ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 22.03.2024 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. మద్యం కుంభకోణం కేసు కు సంబంధించి ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ నిన్న రాత్రి అరెస్టు చేసింది.

2. ప్రపంచ శాంతి సుస్థిరత , సామరస్యాలను పెంపొందించేందుకు భావసారుప్యం ఉన్న దేశాలతో కలిసి భారత్ పని చేస్తుందని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ అన్నారు.

3. ఎస్‌బిఐ ఇచ్చిన ఎలక్టోరల్ బాండ్ల సమాచారాన్ని తమ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది.

4. ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఈరోజు నుంచి ప్రారంభమవుతుంది.

**KEJRIWAL ARREST**

మద్యం కుంభకోణం కేసు కు సంబంధించి ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ నిన్న రాత్రి అరెస్టు చేసింది. కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన ఈడి న్యూఢిల్లీలోని తన కార్యాలయానికి తీసుకువెళ్లింది. అంతకు ముందు నిన్న సాయంత్రం ముఖ్యమంత్రి నివాసానికి ఈడీ బృందం చేరుకుని సోదాలు నిర్వహించింది. ఢిల్లీ మద్యం పాలసీ మనీలాండరింగ్ కేసులో ఈడీ కేజ్రీవాల్ పేరును నమోదు చేసి...తొమ్మిది సార్లు సమన్లు పంపింది. కేజ్రీవాల్‌కు రక్షణ కల్పించేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించిన కొన్ని గంటల తర్వాత కేజ్రీవాల్ నివాసానికి చేరుకున్న ఈడీ బృందం సోదాలు చేపట్టి... ఆ తర్వాత అరెస్టు చేసింది. ఇదిలా ఉండగా , కేజ్రీవాల్ అరెస్టును రద్దు చేయాలని కోరుతూ ఆప్ సుప్రీం కోర్టును ఆశ్రయించినట్లు ఆప్ నేత , ఢిల్లీ మంత్రి అతిషి తెలిపారు. సుప్రీంకోర్టు అత్యవసరంగా విచారణ జరపాలని పార్టీ కోరిందని చెప్పారు. కేజ్రీవాల్ అరెస్ట్ పై బిజెపి సీనియర్ నాయకుడు రవిశంకర్ ప్రసాద్ మాట్లాడుతూ...

చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం రాజ్యాంగ విరుద్ధమని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా అన్నారు.

NSD

**VP-BHARAT**

ఆర్థిక వ్యవస్థ , సాంకేతిక పరి జ్ఞాన రంగాల్లో మనదేశం సాధించిన ప్రగతి ప్రపంచ శాంతి , సామరస్యాలకు ఒక మార్గ దర్శకం వంటిదని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ అన్నారు. ప్రపంచ శాంతి సుస్థిరత , సామరస్యాలను పెంపొందించేదుకు భావసారుప్యం ఉన్న దేశాలతో కలిసి భారత్ పని చేస్తుందని తెలిపారు. నిన్న కొత్త ఢిల్లీలో ఉప రాష్ట్రపతి నివాసంలో అంతర్జాతీయ వ్యూహాత్మక కార్యక్రమాలలో పాల్గొంటున్న వారితో ధన్కడ్ సంభాషించారు. జాతీయ రక్షణ కాలేజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు వారాల ఈ కార్యక్రమంలో 21 దేశాలకు చెందిన ప్రతినిధులు, 8 మంది భారతీయ అధికారులు పాల్గొంటున్నారు.

NSD

**PM AYURVREDA DAY**

ప్రాచీన విజ్ఞానాన్ని ఆధునికతతో మిళితం చేసి , ప్రపంచ వ్యాప్తంగా ఆయుర్వేదాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్తున్న ఆవిష్కర్తలను అభినందించాల్సిన సందర్భమిదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని.. అద్భుతమైన పరిశోధనలతో మెరుగైన ఆరోగ్యాన్నీ అందిస్తున్న ఆయుర్వేదానికి మద్దతివ్వాలని.. ప్రధానమంత్రి కోరారు.

NSD

**BJP-CONGRESS**

తమ బ్యాంకు ఖాతాలను స్థంభిపజేశారన్న కాంగ్రెస్ ఆరోపణపై బిజెపి తీవ్రంగా ధ్వజమెత్తింది. కొత్త ఢిల్లీలో బిజెపి ప్రతినిధి సంబిత్ పాత్రా మీడియాతో మాట్లాడుతూ... మీరు ఎగవేతదారులైతే మిమ్మల్ని ఎగవేతదారులుగానే పరిగణిస్తారని , కాంగ్రెస్ ను ఉద్దేశించి అన్నారు. కాంగ్రెస్ పార్టీ బ్యాంకు ఖాతాలు మూతపడలేదని , కాంగ్రెస్ పార్టీయే మూతపడిందని

పాత్రా ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా రవిశంకర్ ప్రసాద్ మాట్లాడుతూ... కోర్టులు , ఎన్నికల కమీషన్, మీడియా గురించి రాహుల్ గాంధీ తప్పుగా మాట్లాడారని విమర్శించారు. ఇందుకు రాహుల్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

NSD

SC-EC

భారత ప్రధాన ఎన్నికల కమీషనర్ , కమీనర్ల నియమకానికి సంబంధించిన చట్టంపై స్టే విధించడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న ఈ తరుణంలో చట్టంపై స్టే ఇవ్వడం కుదరదని న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా , దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. ఎన్నికల ప్రధాన కమీషనర్ , కమీషనర్ల ఎంపిక సంఘంలో ఎవరు సభ్యులుగా ఉండాలనే విషయం రాజ్యాంగ ధర్మాసనం తీర్పులో ఎక్కడా చెప్పలేదని తెలిపింది. 2023 ప్రధాన ఎన్నికల కమీషనర్, ఇతర కమీషనర్ల నియామకం, సర్వీసు స్థితిగతులు, విధుల కొత్త చట్టంపై స్టే ఇవ్వాలని దాఖలైన అభ్యర్థనలను అత్యున్నత న్యాయస్థానం విచారించింది. కొత్తగా నియమితులైన కమీషనర్లు జ్ఞానేష్ కుమార్, సుఖ్ బీర్ సింగ్ సంధూ లపై ఎటువంటి ఆరోపణలు రాలేదన్న విషయాన్ని న్యాయస్థానం ఈ సందర్భంగా స్పష్టం చేసింది.

NSD

**CONGRESS LIST**

లోక్‌సభ ఎన్నికలకు 57 మంది అభ్యర్థులతో కూడిన జాబితాను కాంగ్రెస్ పార్టీ విడుదల చేసింది. అరుణాచల్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నబమ్ తుకీ అరుణాచల్ వెస్ట్ స్థానం నుంచి , పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి వైతిలింగం పుదుచ్చేరి లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేయనున్నారు. ప్రస్తుత లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు అధీర్ రంజన్ చౌదరి పశ్చిమ బెంగాల్‌లోని బహరంపూర్ నుంచి పోటీ చేయనున్నారు.

NSD

**CONGRESS-BRIEFING**

ప్రజాస్వామ్యం సజావుగా పనిచేయాలంటే నిష్పక్షపాత ఎన్నికలు జరగవలసిన అవసరం ఉందని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే అన్నారు. కొత్త ఢిల్లీలో ఖర్గే

మీడియాతో మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీకి చెందిన బ్యాంక్ ఖాతాలను స్థంభింపజేశారని , దానిని తొలగిస్తే ఆ డబ్బును రానున్న ఎన్నికలలో ఉపయోగించుకోగలుగుతా మని ఖర్గే అన్నారు. ఇలా ఉండగా తమ పార్టీ బ్యాంకు ఖాతాలను అప్రజాస్వామికంగా స్థంభింపజేశారని ఎఐసిసి నేత సోనియా గాంధీ ఆరోపించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ... ఈ చర్య కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల స్థంభింపు కాదని , ఇది భారత ప్రజాస్వామ్య మనుగడ ను స్థంభిప చేయడం అని రాహుల్ గాంధి విమర్శించారు.

NSD

**ECI ELECTROL BONDS**

ఎస్‌బిఐ నుండి ఇచ్చిన ఎలక్టోరల్ బాండ్ల సమాచారాన్ని తమ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. సుప్రీంకోర్టు ఆదే శానుసారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వివరాలను సమర్పించిన తర్వాత దాతలు , గ్రహీతల ప్రత్యేక జాబితాలను తన వెబ్‌సైట్‌లో ప్రచురించింది. బాండ్‌లను విక్రయించేందుకు, కొనేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాత్రమే అధికారం ఉందని , వీటిని మొదటిసారిగా మార్చి 2018లో జారీ చేశా రని, గత నెలలో ఈ పథకం చెల్లుబాటు కాదని ఉన్నత న్యాయస్థానం ప్రకటించే వరకు ఈ బాండ్ల విక్రయాలు సాగాయని ఎన్నికల సంఘం తెలిపింది.

NSD

**EC-VIKSIT BHARAT**

వాట్సాప్ ద్వారా పంపుతున్న వికసిత్ భారత్ సందేశాలను తక్షణం ఆపాలని ఎన్నికల సంఘం కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటి శాఖను ఆదేశించింది. ఎన్నికలు ప్రకటించిన తరువాత ప్రజలు ఫోన్ల ద్వారా ఈ సందేశాలు వస్తున్నాయని పలు ఫిర్యాదులు చేస్తున్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినట్లుగా ఎన్నికల సంఘం లేఖలు పంపినా సాంకేతిక సమస్యల కారణంగానే ఈ సందేశాలు వెలువడ్డాయని కేంద్ర ఎలక్ట్రానిక్స్ , ఐటి శాఖ ఎన్నికల కమీషన్ కు తెలిపింది.

NSD

**OPERATION INDRAVATHI:**

హైతీ నుం చి డొమినికన్ రిపబ్లిక్‌కు భారతీయులను తరలించేందుకు భారత్ ఆపరేషన్ ఇంద్రావతిని ప్రారంభించిందని విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ ఎస్ జై శంకర్ తెలిపారు . నిన్న 12 మంది భారతీయులను తరలించినట్లు సామాజిక మాధ్యమ వేదికగా తెలిపారు. విదేశాల్లో ఉన్న భారతీయుల భద్రత , శ్రేయస్సు కోసం భారత ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని అన్నారు. తమ కు మద్దతు ఇచ్చినందు కు డొమినికన్ రిపబ్లిక్ ప్రభుత్వా నికి జైశంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

NSD

**REV. RAILWAY - HOLI SPECIAL**

దేశంలో హోళీ పండుగ సందర్భంగా రైల్వేశాఖ 540 ప్రత్యేక రైళ్ళను నడుపుతుంది. దేశ వ్యాప్తంగా ప్రధాన నగరాలను కలుపుతూ ఈ రైళ్ళను నడపనున్నట్లు రైల్వే మంత్రిత్వ శాఖ తెలిపింది. ఢిల్లీ-పాట్నా, ఢిల్లీ – భగల్ పూర్, ఢిల్లీ- ముజఫర్ నగర్, ఢిల్లీ – సహర్సా, గోరఖ్ పూర్ – ముంబై, కలకత్తా – పూరి, గౌహతి, రాంచీ, న్యూ ఢిల్లీ – శ్రీ మాతా వైష్ణో దేవి రూట్లలో ఈ ప్రత్యేక రైళ్ళు నడుస్తాయి. గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది 219 రైళ్ళను అదనంగా నడుపుతున్నట్లు రైల్వే శాఖ తెలిపింది.

NSD

**IPL**

ఐపీఎల్ 17వ క్రికెట్ టోర్నమెంట్ ఈరోజు నుంచి ప్రారంభమవుతుంది. టోర్నీ తొలి రెండు వారాల షెడ్యూల్‌ను భారత క్రికెట్ నియంత్రణ మండలి... బీసీసీఐ విడుదల చేసింది. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో ఈరోజు రాత్రి 8 గంటలకు చెన్నై సూపర్ కింగ్స్ , రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభమవుతుంది. చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్సీ నుంచి ధోని వైదొలగారు. ఆ బాధ్యతలు రుతురాజ్ గైక్వాడ్‌కు అప్పగించారు.

NSD

**SWISS OPEN BADMINTON**

స్విస్ ఓపెన్ బ్యాడ్మింటన్‌లో భాగంగా స్విట్జర్లాండ్‌లోని బాసెల్‌లోని సెయింట్ జాకోబ్‌షాల్ ఎరీనాలో జరిగిన పురుషుల సింగిల్స్‌లో కిదాంబి శ్రీకాంత్ , కిరణ్ జార్జ్ , ప్రియాంషు

రజావత్‌లతో సహా భారత ఏస్ షట్లర్లు క్వార్టర్ ఫైనల్స్ లోకి ప్రవేశించారు. శ్రీకాంత్ 21-16, 21-15 సెట్ల తేడా తో మలేషియాకు చెందిన లీ జియాపై వరుస సెట్లలో గెలుపొందగా , యువ ఆటగాడు కిరణ్ జార్జ్ - ఫ్రెంచ్ ఆటగాడు అలెక్స్ లానియర్‌పై గెలుపొందాడు. కాగా, ప్రియాంషు రజావత్ - చైనాకు చెందిన లీ లాంక్సీపై విజయం సాధించింది. అంతకుముందు మహిళల డబుల్స్ విభాగంలో భారతదేశానికి చెందిన గాయత్రి గోపీచంద్ , ట్రీసా జాలీ క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నారు. ఇతర మ్యాచ్‌లలో , పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్స్ లో లక్ష్య సేన్ - తైవాన్‌కు చెందిన లీ చియా-హావోపై ఓడిపోగా , పివి సింధు జపాన్‌కు చెందిన టొమోకా మియాజాకి చేతిలో ఓటమి పాలయ్యారు.

NSD

**IOC..FLAG BEARES**

భారత ఒలింపిక్ అసోసియేషన్ ప్రముఖ టేబుల్ టెన్నిస్ ప్లేయర్ అచంట శరత్ కమల్‌ను పారిస్ ఒలింపిక్స్ 2024లో భారత జెండా బేరర్‌గా ప్రకటించింది. IOC ఒలింపిక్ కాంస్య పతక విజేత అనేక సార్లు బాక్సింగ్ ప్రపంచ ఛాంపియన్ అయిన మేరీ కోమ్‌ను చెఫ్‌గా ప్రకటించింది. ఆరుసార్లు ఒలింపియన్, వింటర్ ఒలింపిక్ గేమ్స్ లో పోటీపడిన మొదటి భారతీయ ప్రతినిధి శివ కేశవన్ డిప్యూటీ చెఫ్ డి మిషన్‌గా వ్యవహరిస్తుండగా , గగన్ నారంగ్ భారత షూటింగ్ టీమ్‌కు గగన్ నారంగ్ ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తారు.

NSD

**HIMANI RANA SSP-1 21.03.2024**

**VP - BHARAT**

Vice President Jagdeep Dhankhar has emphasized that the rise of Bharat in economy and technology is an assurance for global peace and harmony. He also added that India remains committed to engaging like-minded nations to nurture and sustain global peace, stability and harmony. Mr Dhankhar said this while interacting with the participants of inaugural International Strategic Engagement Programme at Upa-Rashtrapati Niwas in New Delhi today. This two-week program comprising of international delegates from 21 countries and eight Indian officers is being organized by National Defence College. The Vice President said, with an expanding

economy, effective diplomacy and growing soft power, the world looks to India for catalyzing affirmative ecosystem for peace.

<><>DIPENDRA/1450

**TRIPTI FSP-I 22.03.2024**

**MORN KEJRIWAL ARREST**

The Enforcement Directorate has arrested Delhi Chief Minister Arvind Kejriwal in an alleged liquor scam case. The agency arrested Mr Kejriwal from his residence to its office in New Delhi last night. A team of ED reached the Chief Minister's residence in the evening and carried out searches. The arrest came hours after the Delhi High Court refused to grant protection to Kejriwal from any coercive action by the agency.

The ED had named Mr Kejriwal in the Delhi liquor policy linked money laundering case and had sent nine summons to him to appear before it. However, Mr Kejriwal skipped all summons terming them illegal and politically motivated. Meanwhile, Aam Admi Party has moved the Supreme Court for quashing the arrest of Mr Kejriwal and asked for an urgent hearing by the Supreme Court. Reacting to action, Senior BJP leader Ravi Shankar Prasad said, this is a process of law which is being done with a view to take appropriate action against corruption. He said, let the law take its course.

**<><><> ANUPAM / 0632**

**TRIPTI FSP-I 22.03.2024**

**CONGRESS- LIST**

Congress has released a list of 57 candidates for ensuing Lok Sabha polls. Former Arunachal Pradesh Chief Minister Nabam Tuki will contest from Arunachal West seat while Former Puducherry Chief Minister Vaithilingam to contest from Puducherry Lok Sabha seat. Leader of Congress party in current Lok Sabha Adhir Ranjan Chowdhury to contest from Baharampur in West Bengal.

**<><><>ANUPAM MISHRA/MAIL/0638**

**HIMANI RANA SSP-1 21/03/2024**

**ECI- ELECTORAL BONDS**

The Election Commission today made public a data set of electoral bonds including their numbers that can help match their purchasers with the political parties that received the funds. The separate lists of the donors and the recipients were published by the poll body on its website after the details were submitted to it by the State Bank of India after the order of the Supreme Court. The State Bank of India was the only bank

authorised to sell and redeem the bonds, which were first issued in March 2018 and were being sold until the scheme was declared null and void by the top court last month. The Election Commission said it has uploaded the data on electoral bonds on its website as received from SBI on "as is where is basis".

<><> Anupam/ Anand 2011

**HIMANI RANA SSP-1 21.03.2024**

**VP - BHARAT**

Vice President Jagdeep Dhankhar has emphasized that the rise of Bharat in economy and technology is an assurance for global peace and harmony. He also added that India remains committed to engaging like-minded nations to nurture and sustain global peace, stability and harmony. Mr Dhankhar said this while interacting with the participants of inaugural International Strategic Engagement Programme at Upa-Rashtrapati Niwas in New Delhi today. This two-week program comprising of international delegates from 21 countries and eight Indian officers is being organized by National Defence College. The Vice President said, with an expanding economy, effective diplomacy and growing soft power, the world looks to India for catalyzing affirmative ecosystem for peace.

<><>DIPENDRA/1450

**VISHNU: KAMAL TSP-II 21.03.2024**

**REV. NT. SWISS OPEN BADMINTON**

**In Swiss Open Badminton, Ace Indian shuttlers including Kidambi Srikanth, Kiran george, and Priyanshu Rajawat have entered the Quarter Finals of the Men's Singles at St. Jakobshalle Arena in Basel, Switzerland today. Srikanth defeated Lee Zii Jia of Malaysia in straight sets, 21-16, 21-15, while the youngster Kiran George outsmarted the French player Alex Lanier 18-21, 22-20, 21-18, despite losing the first game. Meanwhile, Priyanshu Rajawat beat Lei Lanxi of China, 21-14, 21-13.**

Earlier, India's Gayatri Gopichand and Treesa Jolly have advanced to quarter-finals of the Women's Doubles category today. They defeated another Indian duo Priya Konjengbam and Shruti Mishra in straight sets 21-10, 21-12.

**In other matches, Lakshya Sen suffered a loss against Lee Chia-hao of Taiwan, 17-21, 15-21 in the Mens Single's pre-quarters, while PV Sindhu lost to Tomoka Miyazaki of Japan, 21-16, 19-21, 16-21, in the Women's Singles. In Mixed Doubles,**

**Indian pair of B. Sumeet Reddy and N. Sikki Reddy also suffered a loss against Robin Tabeling and Selena Piek of Netherlands, 11-21, 14-21, in the round of 16. Another Indian pair of S. K. Karunakaran and Aadya Variyath also fell to Chen Tang Jie and Toh Ee Wei of Malaysia, 17-21, 14-21.**

**<><><> VARIOUS SOURCES/0247 HRS**

**HIMANI RANA SSP-II 20.03.2024**

**IPL-DHONI**

M.S. Dhoni has handed over the Chennai Super Kings captaincy to Ruturaj Gaikwad today. This is the second time when Dhoni has quit as captain, he had handed it over to Ravindra Jadeja in 2022. This announcement came on the eve of the 17th edition of IPL, which is set to begin tomorrow. The Board of Control for Cricket in India (BCCI) has released the schedule for the first two weeks of the tournament. The opening match will be played between Chennai Super Kings and Royal Challengers Bangalore tomorrow at 8pm at MA Chidambaram Stadium in Chennai. The schedule for the remaining matches will be announced by the BCCI.

**<><><>**

**NET/PKM/1805 HRS**

**VISHNU: KAMAL TSP-II 21.03.2024**

**IOC- FLAG BEARERS**

In an official statement, the Indian Olympic Association (IOA) announced veteran Table Tennis Player Achanta Sharath Kamal as the Indian Flag bearer at the Paris Olympics 2024. IOC also announced Olympic bronze medallist and multiple-time Boxing World Champion, Mary Kom as the Chef de Mission. Six-time Olympian and the first Indian representative to compete in luge at the Winter Olympic Games, Shiva Keshavan will serve as the deputy Chef de Mission, while Gagan Narang will be in-charge of Indian Shooting Team. Also, Dr. Dinshaw Pardiwala has been appointed as the Chief Medical Officer. These appointments represent a blend of experience, expertise, and leadership that will contribute significantly to the success of Indian athletes on the global stage, the statement added. Kamal was India's flag bearer at the closing ceremony of 2022 Birmingham Commonwealth Games, where he won three gold medals, while Mary Kom and former hockey captain Manpreet Singh were India's flag bearers at the 2020 Tokyo Games.

**<><><> VARIOUS SOURCES/0336 HRS**